
రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్ నారాయణ రెడ్డి

**రంగారెడ్డిఅర్బన్, ఆగస్టు 6,ప్రభాతవార్త:-** జిల్లాలో డబుల్ బెడ్ రూం ఇళ్లకు సంబంధించిన పెండింగ్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ కార్యాలయం నుండి హౌసింగ్ విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఆర్డీఓలు, తహశీల్దార్లు మరియు ఎంపీడీఓలతో డబుల్ బెడ్ రూం ఇళ్ల కేటాయింపు మరియు పెండింగ్ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డబుల్ బెడ్ రూం ఇళ్లకు ఇప్పటికే ఎంపికైన లబ్ధిదారులకు కేటాయింపు ఇవ్వడానికి స్థానిక ప్రజా ప్రతినిధులతో అధికారులు సమన్వయం చేసుకోవాలని అన్నారు. విద్యుత్ సంబంధిత పనులతో పాటుగృహ సముదాయాలలో నీటి సరఫరా సంపుల నిర్మాణాన్ని పూర్తి చేసి, 15 రోజుల్లోగా లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, పిడి హౌసింగ్, విద్యుత్, ఆర్.డబ్ల్యూఎస్ అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పిడి నాయక్, విద్యుత్ అధికారులు, ఆర్.డబ్ల్యూఎస్ అధికారులు, సంబంధిత అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, ఆగష్టు 6, ప్రభాతవార్త :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు నిర్వహించాలని, వీలైనంత వరకు ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగే విధంగా ప్రజలలో అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశము హాలు నందు జిల్లా లోని అందరూ ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీ లతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి వైద్యాధికారి ఎంఎల్‌హెచ్‌పీ అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు జరిగేలా బాధ్యత వహించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి, జిల్లాలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న జాగ్రత్తల గురించి తగు సూచనలు చేశారు. వ్యాధి నిరోధక టీకాలు, అసంక్రమిత వ్యాధులు, టీబీ ని యంత్రణ కార్యక్రమాల అమలు గురించి సమీక్షించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు జాతీయ నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్న వివిధ రిపేరు ప నుల గురించి నాణ్యంగా ప నులు జరిగే విధంగా చూడాలని ఆదేశించారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### ..మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి


వంటశాలలో ఆహారంను పరిశీలించిన కలెక్టర్ మనుచౌదరి దృశ్యం

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఆగస్టు 6, ప్రభాతవార్త**

విద్యార్థులు తమ ఆలోచనలను చెప్పితేనే శక్తి,సామర్థ్యాలు సృజనాత్మకత మెరుగు అవుతుందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి స్పష్టం చేశారు. అదే విధంగా విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలని ఆయన సూచించారు. బుధవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలోని తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాలను, పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. తరగతి గదిలో విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూనే బోర్డుపై లెక్కలను బోధించారు.గణితాన్ని అర్థం చేసుకుని ప్రాక్టీస్ చేయాలన్నారు. వసతి గృహంలో విద్యార్థులు ఎంత మంది ఉన్నారని రికార్డులను ఆయన పరిశీలించారు. స్టోర్ రూమ్‌ను, వంటగదిని, ఆహారాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులను ఏఏ సబ్జెక్టులు ఉన్నాయి ఎలా సిద్దం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఎలాంటి ఆటలు ఆడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. భవిషత్‌లో మీరు ఏమవుతారని, మీ ఆశయం ఏమిటని అడిగితెలుసుకుని వ్యక్తిత్వ వికాసం పెంపొందించే విధంగా మంచి మాటలు విద్యార్థులకు తెలియజేశారు. కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి వత్తిడిలు లేకుండా చదవాలని, వెనకంజలో ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని కష్టంతో కాకుండ ఇష్టంతో చదవాలని, మానసిక వత్తిడికి గురికావద్దని ఆయన స్పష్టం చేశారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తున్నారా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేధిక ఇవ్వాలని సంబంధిత అధికారులను కలెక్టర్ మనుచౌదరి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి తహసీల్దార్ వెంకటనర్సింహ్మారెడ్డి, ప్రిన్సిపల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




- -మట్టి విగ్రహాన్ని పూజించడం పురాతన సాంప్రదాయం
- -వినాయక చవితికి ముస్తాబవుతున్న గణనాథులు
- -మట్టి విగ్రహాలు తయారీ కేంద్రంగా చాపల గూడెం
- -ప్రతిమల తయారీలో ఉపాధి పొందుతున్న యువత, మహిళలు


వినాయక విగ్రహాల తయారీతో ఉపాధి పొందుతున్న గోపాల్

**కుల్కచర్ల, ఆగష్టు 6, ప్రభాతవార్త :** దేవతామూర్తులకు ఆదిదేవుడు శ్రీ వినాయకుడు. వినాయక చవితి వస్తుందంటే చాలు పిల్లలు పెద్దలు మహిళలు ఎంతో ఉత్సాహం కనబడుతుంది. మండపాలు ఏర్పాటు దగ్గర నుండి విగ్రహ ప్రతిష్ట నిమజ్జనం వరకు నిత్యం ఆటపాటలతో భక్తి పరవశంతో ఉల్లాసంగా గడుపుతారు. ఎంతటి గొప్ప పూజాదికాలు యజ్ఞ యాగాదులైన మొట్టమొదట పూజలు అందుకునేది వినాయకుడు మాత్రమే. అలాంటి గణపతి ప్రతిమలు అ నుభవ రాహిత్యం తో రంగురంగుల డిజైన్లతో ఇట్టే ఆకట్టుకునే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వైపు యువత ఆకర్షితులయ్యారు. నిజానికి మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించి పూ జించడం వల్ల ప్రకృతికి మానవాళికి ఎంతో మేలు జరుగుతుం ది.వినాయకుడు పుట్టింది తన తల్లి అయిన పార్వతీదేవి మేని నలుగు మట్టి నుంచే కదా. అందుకే వినాయకుడి మట్టి విగ్రహాన్ని మాత్రమే పూజించా లి.మట్టిలోంచి సకల ప్రాణులు సంపదలు వచ్చాయని అందరికీ తెలుసు. మట్టి వినాయకుడిని చేయాలంటే చెరువుల నుంచి బంక మట్టిని సేకరించి దాన్ని బాగా కలిపి ఒక ముద్దలా తయారు చేస్తారు. దానిని వివిధ ఆకృతు ల్లో తయారుచేసి చివరికి గణనాథుడి ప్రతిరూపాన్ని తయారు చేస్తారు. మట్టి విగ్రహాన్ని పూజించడం వల్ల భక్తి ముక్తి శక్తి లభించడమే కాక పర్యావరణానికి ఎంతో మేలు చేసిన వారవుతాం. వినాయకుని పూజించడం అంటే మన ప్రకృతిని పూజించటంతో సమానం. మనకు జీవాన్ని జీవితాన్ని మ ంగడ ం ఇస్తున్న ప్రకృతిని పూజించే అవకాశం వినాయక చవితి ద్వారా మనకు లభిస్తుంది. మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించడం పూజించడం వల్ల లాభా లు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల మానవాళికి జీవరాసులకు ప్రకృతికి హాని కలుగుతుంది. ఈ విగ్రహాల ం నిమజ్జనం చేయడం ద్వారా చెరువులు నీరు కలుషితమై నీటిలో నివసిస్తున్న చేపలు జీవరాసులు చనిపోయే ప్రమాదం కూడా ఉంది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ అంటేనే ఒక విష పదార్థం. అవే మట్టి విగ్రహాలు నీటిలో త్వరగా కరిగిపోవడమే కాకుండా జీవరాసులకు ప్రకృతికి ఎటువంటి హాని జరగదు. మట్టి విగ్రహాన్ని పూజించడం నిమజ్జనం చేయడం ఆధ్యాత్మికంగానే కాకుండా ఆర్థికంగా ఎంతో మేలు చేసే గొప్ప ఆచారం.

### మట్టి విగ్రహాలకు కేరాఫ్ అడ్రస్ కుల్కచర్ల మండలం.

-మట్టి విగ్రహాలకు కేరాఫ్ అడ్రస్ గా కుల్కచెర్ల మండల పరిధిలోని చాపల గూడెం గ్రామం ఎంతో పేరు సంపాదించింది. ఇక్కడ యువకులు మట్టి విగ్రహాలు తయారు చేసి లాభాలు గడించడమే కాకుండా గ్రామానికి కూడా ఉపాధి కల్పిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడ యువత మహిళలు సంవత్సరంలో 6 నెలలు విగ్రహాల తయారీలో ఉపాది పొందుతున్నారు. గ్రామంలో ముఖ్యంగా కుమ్మరి గోపాల్, కుమ్మరి స్వామి, కుమ్మరి మల్లయ్య 8 సెంటీమీటర్ల నుండి 8 అడుగుల వరకు మట్టి విగ్రహాల ం తయారుచేసి జిల్లాలోనే కాకుండా హైదరాబాద్ ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. చాపల గూడెం గ్రామ వినాయకులు అంటేనే వ్యాపారులు ఆసక్తి కనబరిచి అడ్వా న్సులు చెల్లిస్తున్నారు. ఒక చిన్న కుటీర పరిశ్రమగా మొదలైన మట్టి ప్రతిమలు నేడు ఇతర రాష్ట్రాలు సైతం ఎగుమతి చేసేలా అభివృద్ధి సాధించడం సంతోషకరం.

### -ప్రభుత్వ సహకారం అవసరం : కుమ్మరి గోపాల్, తయారీదారు

గత పది సంవత్సరాలుగా మట్టి విగ్రహాలు తయారు చేస్తున్నాం. ఈ తయారీలో 12 మంది మహిళలు పనిచేస్తున్నారు. మా దగ్గర హైదరాబాద్ నుంచి కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా ఆర్డర్లు వస్తున్నాయి. మట్టి సేకరణ, తయారీ, ఎగుమతి భారమవుతుంది. ప్రభుత్వం మట్టి విగ్రహాల ం ఉచితంగా సరఫరా చేయడానికి పూ నుకుంది కావున మాకు సహకారం అందించి లబ్ది కలిగిస్తే మరింత వేగంగా విగ్రహాలు తయారు చేయడం ద్వారా ఇంకా ఎక్కు వ మందికి ఉపాధి కలిగించడమే కాక మరింత ఉత్సాహంగా పనిచేయడానికి వీలు కలుగుతుంది.

## విద్యావ్యవస్థ నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం

### -దేశంలో అందరికీ ఒకే విద్య -నర్సరీకి లక్ష

**యాచారం ఆగస్టు 6 ప్రభాతవార్త :** దేశంలో విద్యాహక్కు చట్టం ఏర్పడి మార్పు వస్తుందని భావించిన నేడు చట్టాన్ని ఉల్లంఘిస్తూ వ్యాపారంగా చేస్తున్న తరుణంలో వాటిని నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. విద్యా హక్కు చట్టం దేశంలో అందరికీ సమానమైన విద్య ప్రతి ఆరేళ్ళు నిండిన విద్యార్థికి ఉచిత విద్య అందించాల్సి ఉంది. ఉచితం సరే ఖరీదైన విద్య కు సామాన్యుడు ఆర్థిక వ్యవస్థను చిందరవంర చేస్తున్నాయి. సామాన్యుడు సంపాదించింది మొత్తంలో అధిక భాగం తన పిల్లల చదువులకే సరిపోతుందని వృద్ధి జరగడం లేదని తీవ్ర ఆర్థిక సంక్షోభానికి గురైతున్నాడని విశ్లేషకులు భావిస్తున్నారు.మెరుగైన విద్య బోధనల కోసం ప్రభుత్వ పాఠశాల లైన కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, సైనిక్ స్కూల్లో, మరెన్నో ప్రభుత్వ పాఠశాలలు వెలిసిన నేడు వాటి స్థాయి తగ్గిపోతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రామాణికత పాటించి ప్రతి విద్యార్థి అన్ని రంగాలలో సమిష్టిగా సమగ్రవంతమైన విద్యా బోధన నేర్చుకుని సాంస్కృతిక క్రీడా రంగాలలో వృద్ధి చెందుతాడు. కానీ నేడు విద్య ప్రైవేట్ కరణం తో ప్రైవేట్ పాఠశాలల్లో కేవలం చదివే లక్ష్యం మార్కుల ఫలితాలే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థికి నిబంధనల ప్రకారం విద్యను బోధనలు చేస్తున్నారు. ప్రైవేట్ లో అందుకు భిన్నంగా స్థాయికి మించిన బోధనలు చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఐదవ తరగతి విద్యార్థికి 8వ తరగతి పాఠ్యాంశాలు బోధిస్తున్నట్లు తెలుస్తుంది. ఆరవ తరగతి విద్యార్థికి ఎనిమిదో తరగతి 9వ తరగతి పాఠ్యాంశాలు బోధిస్తున్నట్లు తెలుస్తుంది.దీంతో విద్యార్థికి ఒత్తిడి పెరిగి అన్ని అంశాలలో సమగ్ర విద్యను అందుకోలేకపోవచ్చు అని అంటున్నారు.పోటీ ప్రపంచంలో నేడు ప్రైవేట్ పాఠశాలలు అధికంగా బోధనలు చేపట్టి ర్యాంకుల వర్షం కురిపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యకు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలలో 25 శాతం మంది విద్యార్థులకు ఉచిత విద్య అందించాల్సి ఉంటుందన్న విషయాన్ని ఆరోపిస్తున్నారు. కార్పొరేట్ విద్యలో ఆటపాటలకు విలువ లేకుండా పోతుందని వాటిని దరిదాపుల్లోకి రాకుండా చేస్తున్నారని వినికిడి. కనీసం మౌలిక వసతులు కలపండించడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. 50 మందికి ఒక్క టాయిలెట్ చొప్పున ఉంటుందని విషయం అందరికీ తెలిసిందే. ముఖ్యంగా బాలికలు మౌలిక వస్తు లేకపోవడంతో నీరు త్రాగడాన్నే మానేస్తున్న సంగతి తెలిసిన విషయమే. దేశంలో అంతర్జాతీయ విద్యాలయాలలో ప్రామాణికత పెరిగి ఫీజులు అత్యధికంగా వసూలు చేస్తుంటారు. పాఠశాలల్లో ముందస్తు పాఠ్యాంశా బోధనలతో ప్రైవేటుకు ప్రభుత్వ పాఠశాలలకు వ్యత్యాసం కనిపిస్తుంది. దేశవ్యాప్తంగా అందరికీ ఒకే పాఠ్యాంశం అన్ని నిబంధన తీసుకువస్తే ప్రైవేటు పాఠశాలలు మూతపడతాయని భావిస్తున్నారు. గతంలో ఢిల్లీ లో మాజీ ముఖ్యమంత్రి ఆమ్ ఆద్మీ పార్టీ కేజ్రీవాల్ ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున సంచలనాత్మక నిర్ణయం తీసుకుని ఆదర్శంగా నిలిచారు. ప్రభుత్వ బడులకే ప్రాధాన్యతనిస్తూ పేను మార్పు తీసుకువచ్చి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. నేడు మరోసారి భారతదేశంలో ఒకే చదువు అందరికీ అనే నినాదాన్ని తీసుకురావాలని కోరుతున్నారు. విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరుతున్నారు. ముఖ్యంగా తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలో నారాయణ శ్రీ చైతన్య అవార్డు వస్తుందని వారి నుండి అత్యధికంగా ప్రభుత్వాలకు ముడుపులు ముడుతాయని ఆరోపణలు ఉన్నాయి. శ్రీ చైతన్య నారాయణ ఎక్కడో ఉంటూ మారుమూల గ్రామాలకు పాఠశాలలను తీసుకువచ్చి కార్పొరేట్ విద్యనందిస్తున్నాయని ప్రభుత్వ పాఠశాలల ఉనికి కోల్పోయే పరిస్థితిలకు ఉందని అంటున్నారు. పాఠ్యాంశాలలో మారుపే తప్ప ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయులకు వ్యత్యాసం చాలా ఉందని ప్రభుత్వ పాఠశాలల పని చేసే ఉపాధ్యాయులు శిక్షణ పొంది నైపుణ్యంతో ఉంటారని ప్రైవేటు పాఠశాలలో అలా ఉండరని అంశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు తీసుక వెళ్లాల్సిన అవసరం ఎంతో ఉందంటున్నారు. శ్రీ చైతన్య నారాయణ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు ఆంగ్లమాధ్యంలో మాట్లాడే నైపుణ్యం కూడా లేదనే విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో బలోపేతం కోసం గత సంవత్సరం ఎండాకాలంలో ఆంగ్ల భాషలో మాట్లాడి బోధనలు చేపట్టాలని స్పష్టమైన నిబంధన వచ్చిన పూర్తి స్థాయిలో అమలు కాకపోవడం జరుగుతుందంటున్నారు. ఏది ఏమైనా బోధనలు పాఠ్యాంశాలు అందరికీ సమానంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## చదువే ఒక ఆయుధం : కలెక్టర్ నారాయణరెడ్డి


విద్యార్థులతో మాట్లాడుతూన్న కలెక్టర్

**రంగారెడ్డి అర్బన్,ఆగష్టు06,ప్రభాతవార్త:-** చదువే ఒక ఆయుధం, సమయం చాలా విలువైనదని, కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. శంషాబాద్ మండలం పాలమాకుల లోని కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్‌ను కలెక్టర్ బుధవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బోధన, నీరు , ఆహారం, సౌకర్యాలను అడిగి తెలుసుకోవడంతో పాటు ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులకు సంబంధించి విద్యార్థినిలను పలు ప్రశ్నలను అడిగారు. ఇంగ్లీష్ సబ్జెక్టులో విద్యార్థినిలు పేలవంగా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం పోటీ ఎక్కువగా ఉందని, ఉన్నత చదువులు చదివిన వారు కూడా చిన్న చిన్న ఉద్యోగాల కోసం పోటీ పడుతున్నారని, చదువుతో పాటు నైపుణ్యాలు (స్కిల్స్) కూడా ఉంటేనే అనుకున్న ఉద్యోగం వస్తుందని వివరించారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. చదువు ఒక ఆయుధమని, లక్ష్యాన్ని పెట్టుకొని ప్రణాళికతో చదవాలని అన్నారు. ఏఎన్‌ఎం, ఎస్ఓ, గ్రాఫ్ట్, కంప్యూటర్ ఆపరేటర్ టీచర్స్ లేరని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తేగా, వారం రోజు ల్లోగా నియమిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ వంట గదిని సందర్శించి విద్యార్థినిలకు వండిన వంటలను పరిశీలించడంతో పాటు టాయిలెట్లను పరిశీలించారు. కలెక్టర్ వెంట శంషాబాద్ మండలం తహసీల్దార్ రవీందర్ దత్, ఇంచార్జి ప్రిన్సిపల్, ఉన్నారు.

## గ్రంథాలయ పన్నులు తప్పనిసరి చెల్లించాలి

### -అదనపు కలెక్టర్ సుధీర్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 6, ప్రభాతవార్త :** గ్రంథాలయాలు అభివృద్ధి పరిచేందుకు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు గ్రంథాలయ పన్నులు తప్పనిసరిగా చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్ అధికారులను ఆదేశించారు. బుధవారం గ్రంథాలయ పన్ను వసూలు కమిటీతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) తన ఛాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రంథాలయ సంస్థలకు ప్రధాన ఆదాయ వనరులు గ్రంథాలయ పన్ను మాత్రమేనని, పన్నుల వసూలు ను బట్టి జిల్లాలో అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపం చాయతీ లు చెల్లించాల్సిన గ్రంథాలయ ప న్నులు సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. గత 5 సంవత్సరాలుగా చెల్లించాల్సిన గ్రంథాలయ బకాయి పన్ను చెల్లించే దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. గ్రంథాలయాలు జ్ఞానాన్ని పెంపొందించే దిశగా తీర్చిదిద్దాలని, భవిష్యత్ తరాలకు కూడా ఎంతగానో ఉపయోగపడే విధంగా గ్రంథాలయాలు తీర్చిదిద్దాలని ఆయన తెలిపారు. అధికారులు గ్రంథాలయాలను సందర్శిస్తూ అవసరాల మేరకు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు సమకూర్చేందుకు తోడ్పాటు అందించాలని ఆయన తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ బాబు, గ్రంథాలయ కార్యదర్శి సురేష్, మున్సిపల్ కమిషనర్లు బలరాం నాయ క్, విక్రమ్ సింహారెడ్డి, వెంకటయ్యలు పాల్గొన్నారు.

## వృద్ధురాలి మెడలో బంగారం దోచుకెళ్లిన భార్యాభర్తలు అరెస్ట్




**తలకొండపల్లి ఆగస్టు 6, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో వద్దురాలి మెడ నుంచి బంగారు గుడ్ల హారం దొంగిలించిన ఇద్దరు భార్యాభర్తలను బుధవారం నాడు అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. అందుకు సంబంధించిన స్థానిక ఎస్సై శ్రీకాంత్ వివరాల ప్రకారం జులై 30న రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన రాచమల్ల మల్లమ్మ అనే వృద్ధురాలు అదే గ్రామంలోని సాయిబాబా గుడి దగ్గర ఉండడంతో ఆమె మెడలో నుంచి తొమ్మిమ్మితులాల బంగారు గుడ్ల హారాన్ని ఎత్తుకెళ్లారు. మీరు మహబూబ్నగర్ జిల్లా నవాబ్ పేట మండలం చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఎరుకలి శీను ఎరుకలి అరుణలు భార్యాభర్తలు బైక్ పై వచ్చి వృద్ధురాలు మల్లమ్మ తో మాటలు కలిపి మేము మీకు దూరపు బంధువులమని మాది మిడ్జిల్ మండలంలోని ఆవంచ గ్రామం అని నమ్మకం కలిగించారు. అనంతరం ఆమెతో మాట్లాడి ఆమె మెడలోని తొమ్మిది తులాల బంగారు గుడ్ల హారాన్ని తీసుకొని ఆమెకు బంగారు పుస్తెలతాడు అంటూ నమ్మించి ఆమె చేతిలో నకిలీ పుస్తెలతాడును ఇచ్చి అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో ఇంటికెళ్లిన రాచమల్ల మల్లమ్మ తన మనవనికి చూయించగా అది నకిలీ అని తెలుసుకొని మోసపోయామని గ్రహించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. శంషాబాద్ సీసీఎల్ పోలీసుల సహకారంతో తల కొండపల్లి పోలీసులు సీసీ కెమెరాలు పరిశీలించి భార్యాభర్తలైన ఎరుకలి శీను ఎరుకల అరుణలు మిడ్జిల్ మండల కేంద్రంలోని బంగారు దుకాణంలో అమ్మినట్లు తెలిసింది. దీంతో వారిపై పై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

### బీహార్ యువకుడి ఆచూకి కోసం ఫోటో విడుదల

**మేడ్చల్, ఆగస్టు 6. ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలో సోమవారం రాత్రి జరిగిన సిలిండర్ పేలుడు సంఘటనలో బీహార్ యువకుడు మృతి చెందిన సంఘటన విదితమే, కాగా ఆ మృతుడి వివరాల ఇంకా తెలిసిరాలేదు. దీంతో పోలీసులు అతని ఫోటో రిలీజ్ చేశారు. అతని గుర్తించిన వారు మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సీఐ సత్యనారాయణ కోరారు.

### ఇతర రాష్ట్రాల మద్యం ముఠా ఆరెస్టు .!

**- తాండూరులో లింకులు ..**

**-ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకుని విచారణ**

**తాండూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ఇతర రాష్టల నుండి మద్యం తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రంలో విక్రయిస్తున్న మూఠాను రాష్ట్ర టాస్క్ ఫోర్స్ బృదం ఆరెస్టు చేయడం కలకలం రేపుతుంది. మద్యం మూఠాకు వికారాబాద్ జిల్లా తాండూరుకు లింక్‌లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మంగళవారం తాండూరులో ఇద్దరు యువకులను రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ అధికారుల బృదం అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. యువకులను విచారించి వారి ఇళ్లలో తనిఖీలు చేయగా ఇతర రాష్ట్రాల మద్యం లబించినట్లు సమాచారం. తాండూరు పట్టణంలోని రవాణాశాఖ అధికారి కార్యాలయం ముందు ఎజెన్సీ నడిపిస్తున్న తాండూరు ప్రాంతానికి చెందిన కల్వ సాయి, పోల వంశీకృష్ణ అనే ఇద్దరు యువకులు హైదరాబాద్‌లోని మద్యం మూఠా నుండి ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. మంగళవారం తాండూరులో ఇద్దరు యువకులను రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ అధికారుల బృదం అదుపులోకి తీసుకొని విచారించారు. వారి ఇళ్లలో తనిఖీలు చేయగా మద్యం బాటిళ్ల లభించినట్లు తెలిసింది.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి


జయంశంకర్‌కు నివాళులర్పిస్తున్న జిల్లా అదనపు కలెక్టరనసుధీర్, ఇతర అధికారులు

**వికారాబాద్, ఆగష్టు 6, ప్రభాతవార్త :** తెలంగాణా సిద్ధాంత కర్తగా పేరు పొందిన ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల ం ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశము హాలు నందు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరిలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి వేడుకలు పురస్కరించుకొని వారి యొక్క సేవల ం కొనియాడారు. ఈ కార్యక్రమంలో వె నుకబడిన తరగతుల అబివృద్ధి శాఖ అధికారి ఉపేందర్, డిఆర్‌డిఎ శ్రీనివాస్, జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ప్రొ. జయశంకర్ కు నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి అర్బన్,ఆగష్టు6,ప్రభాతవార్త:-** తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏఓ సునీల్ కుమార్, బి.సి.వెల్ఫేర్ అధికారి కేషరాం, వెనుకబడిన సంఘాల నాయకులు మల్లేష్ యాదవ్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం



దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పదవీవిరమణతో సన్మానించిన జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి,పాల్గొన్న తదితరుల దృశ్యం

శామీర్‌పేట, ఆగస్టు 6, ప్రభాతవార్త

దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తిరుమల ప్రసాద్ పదవీ విరమణ చేయటంతో ఆయనను మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి ఘనంగా సన్మానించి సత్కరించారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుని పదవీ విరమణ సభ ఘనంగా జరిగింది. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలేశ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తిరుమల ప్రసాద్ పదవీవిరమణ సభ కార్యక్రమం జరిగింది. జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొని ఆ ఉపాధ్యాయులు తిరుమల ప్రసాద్‌ను ఘనంగా సన్మానించి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు రిటైర్డ్ ఉపాధ్యాయులు డాక్టర్ రామారావు, రామాలయం మాజీ ధర్మకర్త పి.నర్సింహ్మారెడ్డి, రిటైర్డ్ ఎంఇఓ వసంతకుమారి, ప్రధానోపాధ్యాయులు బాలేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్లతో జరభద్రం : డిఎం శ్రీనాథ్



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఎం శ్రీనాథ్

**నవాబుపేట ఆగస్టు 6,ప్రభాతవార్త :** బ్యాంకు ఖాతాదారులు సైబర్ నేరగాళ్ళతో భద్రంగా ఉండాలని పులుమామిడి కెనరా బ్యాంకు డిఎం శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చించన్‌పేటలో ఖాతాదారుల సామాజిక భద్రత కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు లావాదేవిలు అన్‌లైన్‌లో నిర్వహించడంతో సైబర్ నేరగాళ్ళు మోసపూరితమైనా మాటలతో ఖాతాదారులను బురిడి కొట్టించి ఖాతాలను లూటి చేస్తున్నారని ఈ నేపథ్యంలో అపరిచుతులతో ఖాతాలకు సంబంధించిన వివరాలను తెలియజేకూడదని సూచించారు. వ్యక్తిగత వివరాలను ఎట్టి పరిస్థితుల్లో ఇతరులకు తెలపకూడదన్నారు. ఏదైనా సమస్య ఏర్పడితే నేరుగా బ్యాంకు అధికారులను సప్రదించాలని చెప్పారు. సమస్యను పరిస్కారం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజరు పవన్‌కుమార్, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోప్యాయుడు పాండు తదితరులు పాల్గోన్నారు.

## రైతుల కష్టాలు తెలిసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి



ట్రాన్స్ ఫార్మర్ల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు, రైతులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు6) :** షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు రైతుల కష్టాలు తెలుసునని, అందుకే ఫరూఖ్‌నగర్ మండలంలో లోవోల్టేజీ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు 22 నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయించారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్‌లు అన్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, విద్యుత్ సీఎండీ ముషార్, విద్యుత్ డీఈ శ్యాంసుందర్ రెడ్డి, ఏఈలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవతో గత మూడు నెలల్లో 100 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయించారని, మండలంలో రైతులకు లోవోల్టేజీ సమస్య లేకుండా చేస్తామని అన్నారు. త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు సబ్ స్టేషన్లకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార శంకుస్థాపనలు చేయనున్నట్లు వారు తెలిపారు.

## నాగర్‌గూడలో ఘనంగా మైసమ్మ, పోచమ్మ బోనాలు



నాగారగూడ గ్రామంలో మైసమ్మ పోచమ్మ బోనాలతో బయలుదేరిన గ్రామస్తులు

**షాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** అంగరంగ వైభవంగా మైసమ్మ, పోచమ్మ బోనాలు మండల పరిధిలోని నాగరగూడ గ్రామంలో బుధవారం జరిగాయి. అమ్మవారి ఆలయాలను విద్యుత్ దీపాలు, పచ్చని తోరణాలు, పువ్వులతో అందంగా అలంకరించారు. శివసత్తుల నృత్యాలు, పోతురాజుల విన్యాసాలు, మహిళలు నెత్తిన బోనాలు పెట్టుకుని, గ్రామస్తులు వెంటరాగా అమ్మవారి ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరం

### ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీబాయి



నందిగామలో తల్లిపాల వారోత్స వంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లు.

**నందిగామ ఆగస్టు 6 ప్రభాతవార్త:** తల్లిపాలు పిల్లలకు శ్రేయస్కరమని , అప్పుడే పుట్టిన పసి పాపకు తల్లులు ముర్రుపాలు పట్టాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీబాయి అన్నారు. బుధవారం నందిగామ మండల కేంద్రంలో తల్లిపాల వారోత్స వాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు వరలక్ష్మి, కమల, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి ఈటల రాజేందర్‌పై కాంగ్రెస్ బురదజల్లే ప్రయత్నం

**-పిసి ఘోష్ కమిషన్ నివేదికలో దోషులు ఎవరూ..?**
**-కాంగ్రెస్, బిఆర్ఎస్ కుట్రలకు బిజెపి జంకదు**
**-ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి సీతారాంనాయక్**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ సీతారాంనాయక్, సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:

మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర పని కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిటీ ఘోష్ నివేదిక ద్వారా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి, మాజీ ఎంపీ సీతారాంనాయక్ ఆరోపించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లోని బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-మేడ్చల్ ఇంచార్జ్-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై నియమించిన పినాకి చంద్ర ఘోష్ కమిషన్ నివేదికపై ఆయన సుదర్శన్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డిపై నిప్పులు కక్కారు. రేవంత్‌రెడ్డి తపఉ్పలను ప్రశ్నిస్తూ కంటిమీద కునుకు లేకుండా చేస్తూ బీసీ నేతగా ఎదిగిన ఎంపీ ఈటల రాజేందర్‌ను కాళేశ్వరంలో ఇరుకించి రాజకీయ లబ్ది పొందడానికి కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అహంకార, కుటుంబ, నియంతపాలన, అవినీతికి పరాకాష్ట కేసీఆర్ కుటుంబమని అంతకంటే పదిరెట్ల అసమర్థుడు రేవంత్‌రెడ్డి పాలన చూసిన తెలంగాణ ప్రజలకు రాష్ట్రంలో బిజెపి, తెలంగాణ రాష్ట్రసాధనలో కీలకంగా పనిచేసిన బలహీనవర్గాల ఆత్మగౌరవ ప్రతీక లాంటి ఈటల రాజేందర్ ప్రతిష్టను దెబ్బతీసి ప్రయత్నం చేస్తున్న రేవంత్‌రెడ్డి సర్కార్‌కు తగిన గుణపాఠం తప్పదన్నారు. కేసీఆర్ హాయంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన రాజేందర్ గత ఆర్థికశాఖ కార్యదర్శి రామకృష్ణారెడ్డి సూచనల మేరకు వ్యవహరించారని బిల్లుల మంజూరులో ఆయన బాధ్యత వహించాలని ఘోష్ నివేదికలో ప్రస్తుత చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు పేరు లేకపోవడం గమనార్హం అన్నారు. కుంభకోణాల కాంగ్రెస్‌పార్టీకి బిజెపిని విమర్శించే అర్హత లేదని, రాజీవ్‌గాంధీ హయాంలో జరిగిన బొఫోర్స్, బొగ్గు, దాణా కుంభకోణాలు జరిగాయని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, కాంగ్రెస్ ప్రేరేపిక ఘోష్ కమిషన్ నివేధికలో ఏవమి తేల్చలేదని, నిందితులు ఎవరో ప్రజలకు తెలియాలని ఆయన డిమాండ్ చేశారు. 420 హమీలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి వాగ్దానాలను విస్మరించి ప్రజల దృష్టిని మరల్చేందుకే పిసి ఘోష్ కమిషన్ నివేదికను ముందుకు తెస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం అవినీతిపై కమిటీల పేరుతో కాలయాపన చేయడం తప్ప రేవంత్‌రెడ్డి సర్కార్ ఏలాంటి చర్యలు తీసుకోలేదని సీబీఐ చేత విచారణ జరిపిస్తే నిజాలు బయటకు వస్తాయని మాజీ ఎంపీ సీతారాంనాయక్ పేర్కొన్నారు. ఈసమావేశంలో బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, మాజీ ఎంపిటిసి ఏనుగు లక్ష్మారెడ్డి, ఘట్‌కేసర్, పోచారం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, సురేశ్‌నాయక్, నాయకులు కృష్ణగౌడ్, మల్లిఖార్జున్, జైపాల్‌రెడ్డి, రమేశ్‌నాయకుడు, సత్యనారాయణ, ఏనుగు మచ్చేంధర్‌రెడ్డి, మహేశ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్స్ పొజిషన్ ఇవ్వటంలో జాప్యంపై బాధితుల ఆందోళన

**..ఏడాదిన్నర దాటినా పట్టించుకోని అధికారుల వైనం**



మురారిపల్లిలోని డబుల్‌బెడ్‌రూమ్స్‌లో ఇళ్లకు పట్టాలు ఇచ్చి పొజిషన్ చూపలేదని ఆందోళన వ్యక్తం చేసిన బాధిత లబ్దిదారుల దృశ్యం

శామీర్‌పేట, ఆగస్టు 6, ప్రభాతవార్త

శామీర్‌పేట మండలం మురారిపల్లిలో నగరంలోని ముషీరాబాద్, సికింద్రాబాద్ నియోజకవర్గాలకు చెందిన పేదలకు డబుల్‌బెడ్‌రూమ్స్ కేటాయించి ఇళ్లపట్టాలు ఇచ్చినప్పటికీ ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు లబ్దిదారులకు పొజిషన్ చూపలేదని బాధిత లబ్దిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని మురారిపల్లిలోని డబుల్‌బెడ్‌రూమ్స్‌ను లబ్దిదారులు సందర్శించారు. ఇంత వరకు వాటిలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నట్లు వారు ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో నగరంలోని ముషీరాబాద్, సికింద్రాబాద్ నియోజకవర్గాలకు చెందిన పేదలకు ఇళ్లపట్టాలు ఇచ్చి డబుల్‌బెడ్‌రూమ్స్‌ను కేటాయించారని అయితే ఏడాదిన్నర గడిచినా ఇంత వరకు పొజిషన్ చూపకపోవటం బాధాకరమన్నారు. డబుల్‌బెడ్‌రూమ్స్‌లో విద్యుత్, నీటిసరఫరా, లిఫ్టల సమస్య ఉందని అంటున్నారు తప్ప వాటిని పరిష్కరించటం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గత డిసెంబరు అన్నారు. ఆ తరువాత మేలో అన్నారు. మళ్లీ ఆగస్టులో అన్నారు ఇంత వరకు ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నట్లు అధికారులు నిర్లక్ష్యం కొనసాగుతుందని ప్రభుత్వం పేదలను ఆదుకోవాలని వారు కోరారు. దాదాపు రెండేళ్ల కావస్తుందని డబుల్‌బెడ్‌రూమ్స్ అలాట్ చేసి కావస్తుందని ఇప్పటికీ ఆచరణకు నోచుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి డబుల్‌బెడ్‌రూమ్స్‌లో సమస్యలు పరిష్కరించి నివాసాలు ఉండటానికి పొజిషన్ చూపాలని బాధిత లబ్దిదారులు కోరారు. దీనిలో బాధిత లబ్దిదారులు వీరేందర్, లక్ష్మిపతి, చంద్రశేఖర్, విశ్వనాథ్, నిఖిల్, పురుషోత్తం, దయముని, సుజాత, సూర్య, పలువురు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం : ఐసిడిఎస్ సూపర్ వైజర్ ధనలక్ష్మి



,బంట్వారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో 2,లో జరిగిన తల్లిపాల వారోత్స వ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి,

కోట్‌పల్లి, ఆగస్టు 6,ప్రభాతవార్త;

తల్లి ముర్రుపాలే బిడ్డకు ఆరోగ్యమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ ధనలక్ష్మి అన్నారు. బుధవారం నాడు బంట్వారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం 2,లో జరిగిన తల్లిపాల వారోత్స వ కార్యక్రమంలో పాల్గొని గర్భిణీ స్త్రీలకు, బాలెంతలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి ముర్రుపాలు బిడ్డకు పట్టిస్తే జీవితాంతం రక్షణగా ఉంటుందన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కై ముర్రు పాలను బిడ్డకు పట్టించాలన్నారు. తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల బిడ్డ ఎదుగుదలకు వ్యాధి నిరోధక పెరుగుదలకు దోహదం చేస్తుందన్నారు. బిడ్డకు 6, నెలల వరకు తల్లిపాలను మాత్రమే అందించాలన్నారు. ప్రకృతి సిద్దంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని తల్లిపాలల్లో వివిధ రకాల పోషకాలుంటాయని అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయన్నారు. శిశువుకు అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే అపోహలు వీడి తప్పకుండా బిడ్డకు పాలు పట్టించాలన్నారు. తల్లిపాల వల్ల పసికందు మెదడు చురుకుగా పని చేయడంతో పాటు జ్ఞాపక శక్తి పెరిగేందుకు దోహదపడుతుందని మరియు గుండె, చర్మ, సంబంధ వ్యాధులు ఉబ్బసం, ఆస్తామా, బీపీ, షుగర్ రాకుండా చేస్తాయన్నారు. ఆరు నెలల పాటు శిశువుకు రోజుకు 12, సార్లు పాలు తాగించాలన్నారు. బిడ్డకు సరిపడా పాలు ఉండాలంటే గర్బంతో ఉన్నప్పుడే తల్లికి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ప్రోటీన్లు ఉండే పాలు, చేపలు, గుడ్లు, పండ్లు, ఆకు కూరగాయాలు, ఎక్కువగా తీసుకోవాలన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసము చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచార్లు అనసూజ, రేణుఖాదేవి, గర్బిణీలు బాలెంతలు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతానికి బూత్ కమిటీలదే కీలకపాత్ర

### - చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం



సమావేశంలో మాట్లాడుతున్న రత్నం

షాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:

గ్రామస్థాయి నుండి బిజెపిని బలోపేతం చేయడంలో బూత్ కమిటీలదే కీలక పాత్ర అని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ కె ఎస్ రత్నం అన్నారు. షాబాద్ మండల పరిధిలోని సర్దార్ నగర్ గ్రామంలో బుధవారం ఏర్పాటుచేసిన బూత్ కమిటీల ఎన్నికలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ గెలుపొందేందుకు గ్రామస్థాయి బూత్ కమిటీలు పునాదిలా పనిచేస్తాయన్నారు. ప్రతి సభ్యుడు నిబద్ధతతో పనిచేస్తూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకువెళ్లాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వారితో వ్యక్తిగత పరిచయాలు పెంచుకోవాలన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ రాబోవు ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మండల ఎన్నికల ఇంచార్జ్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర స్వచ్ఛభారత్ కన్వీనర్ రాము, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మహేందర్, మండల కార్యదర్శి దాదే హరీష్, నాయకులు రాజు, నరేష్, మహేష్, విష్ణు, నవీన్, శేఖర్, నారాయణ, శివకృష్ణ, శివాజీ కృష్ణ, చిన్నయ్య, యాదయ్య, సందీప్, పవన్, చందు, వెంకటేష్, శివ, సురేష్, మహేష్, శ్రీకాంత్, సురేందర్, పార్టీ కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## పొలానికని వెళ్లిన వ్యక్తి అదృశ్యం

**పూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త :** పొలానికి వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికిరాని సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని కంకల్ గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామస్తుల కథనం ప్రకారం పూడూరు మండలం పరిధిలోని కంకల్ గ్రామానికి చెందిన మంగలి సాయన్న (37)అనేవ్యక్తి సోమవారం ఇతరులవద్ద పత్తిపొలంలో కారాయి దంతె కొట్టడానికి వెళ్లాడు.సాయంత్రం 4గంటల ప్రాంతంలో ఎడ్లను మేపేందుకు పొలంవద్దనే కట్టిఉంచి ఇంటికి వచ్చాడు. అదేరోజు సాయంత్రం సుమారు 6గంటల ప్రాంతంలోఎడ్లను తీసుకువస్తానని ఇంట్లోచెపి బయలుదేరి వెళ్లి తిరిగి ఇంటికిరాలేదు.బంధువులవద్ద ఆరాతీసినా ఆచూకి లభ్యంకాలేదు.పొలానికి వెళ్లాలంటే ఈసీనది దాటాలి.అయితే అదే సమయంలో ఎగువన కురిసిన వర్షానికి ఈసీనది ప్రవహించిందని ప్రమాదావషత్తు అందులో కొటుకుపోయి ఉండవచ్చని అనుమానం వ్యక్తచేస్తూ నదిలో గాలించినా ఆచూకి లభ్యంకాలేదు.సాయన్నకు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.భార్య సునీత చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

## జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**షాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వినోల అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని బుధవారం షాబాద్ లోని గురుకుల పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ కర్త జయశంకర్ సారు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆయన ఆచార్యులుగా ఎంతో సేవ చేశారన్నారు. తెలంగాణ సిద్ధాంత కర్తగా అతనికి మంచి పేరు ఉం ఉన్నారు. తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసి బ్రహ్మాచారిగా జీమిచాడు. తెలు గాణ ఉద్యమంలోని 1969 వాన్ మిల్కి, ఉద్యమంలో సాంబర్, ఇడ్లీ గోబ్యాక్ ఉద్యంమలో పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అవ్యశకథపై పలు పుస్తకాలు రచించి, మంచి పేరు ప్రఖ్యతలు సాదించుకున్నారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగు జాగలో నడవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యారులు పాల్గొన్నారు

## గంజాయి విక్రేత రిమాండ్

**ఘట్‌కేసర్, ఆగష్టు 6, ప్రభాతవార్త:** గంజాయి అమ్ముతున్న నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ గాంధీనగర్‌లలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదస్థితిలో పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకొని విచారించగా ఘట్‌కేసర్‌కు చెందిన షేక్‌సాహిద్‌గా గుర్తించామని తెలిపారు. తనకు గంజాయి పీల్చడంతో పాటు అక్రమంగా విక్రయించే అలవాటు కూడా ఉందని విచారణలో తేలింది. అతని వద్ద గంజాయి, సెల్‌పోన్‌ను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి బుధవారం కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



అత్తాపూర్ ఆగస్టు6,ప్రభాతవార్త :

తల్లి ముర్రుపాలే బిడ్డకు ఆరోగ్యమని పలువురు పేర్కొన్నారు.బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రేమావతి పేట్ అంగన్వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్స వాలు వినోద,జయశ్రీ, ఉమారాణి,లత,జ్యోతిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు సూపర్వైసర్ గౌరీ మాట్లాడుతూ...వచ్చి తల్లి పాల యొక్క ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ జై రామ్ సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గోల్కొండ రాజు కుమార్,ఎడ్లకాడి సూర్యం ముఖ్య అతిధులు గా హాజరు అయ్యారు,సంఘం సభ్యులు గోల్కొండ లేవి రాజ్,బర్ల సుమన్,గడ్డం సత్తయ్య, నడికూడ యాదగిరి,ఎరుకలి రాజలింగం,ఆగపల్లి నర్సింహా,కవ్వగూడెం జనార్దన్, నరహరి,డేవిడ్,హరీష్,తదితరులు ఉన్నారు.

## జంతర్ మంతర్ ధర్నాలో కాంగ్రెస్ నేతలు



ఢిల్లీలో జరిగిన ధర్నాలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

**మనూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల కోసం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన బీసీ పోరుబాట ధర్నాలో కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గంపల సిద్దారెడ్డి, నాయకులు న్యాయవాది సంగన్న మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన బిల్లును కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి ఆమోదిస్తే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

**అల్లాదుర్గం, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎస్ఐ శంకర్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గడిపెద్దాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాదించాలన్న అత్యాశతో యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు, ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటుపడి సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడుతున్నారన్నారు. తల్లిదండ్రులు చిన్నారులపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది గాలయ్య, జోగయ్య, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఇంటింటికి బిజెపి పరిపాలన'



పథకాలపై అవగాహన కల్పిస్తున్న బీజేపీ నాయకులు

**చిలిపిచెడ్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** చిలిపిచేడ్ మండలం అజ్జమర్రి బూత్ 143 లో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడుతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలన గురించి గ్రామస్తులకు వివరించడం జరి గింది. అజ్జమర్రికి 11 సంవత్సరాల్లో కేంద్రం నుంచి సీసీ రోడ్లు శ్మశాన వాటిక, వన నర్సరీ, డంపింగ్ యార్డ్ పీఎం కిసాన్, కొత్త సిసి రోడ్లకు కేం ద్రం నుంచి వచ్చిన నిధుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులు మెదక్ జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణగౌడ్, అజ్జమర్రి బూత్ అధ్యక్షుడు బాయికాడి అశోక్, చిలిపి చేడ్ మండల అధ్యక్షులు మల్కనీ నగేష్, మండల్ ప్రధానకార్యదర్శి లస్కరి వెంకటేశం, మండల్ మాజీ అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు శివశంకర్, ఎస్టి మోర్చా మండల్ అధ్యక్షుడు రమేష్‌నాయక్, నాయకులు ఈశ్వర్, మల్లేశం, సాకలి మహేష్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



పాఠశాల ముందు ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**హత్నూర, ఆగస్టు 6 ప్రభాతవార్త :** హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలోని అభిజ్ఞ పాఠశాల వైఖరిని నిరసిస్తూ బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాఠశాల ముందు ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ మాట్లాడుతూ పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థులను చికెన్, మటన్, తినకూడదని విద్యార్థులను బెదిరిస్తున్నారని, అలాగే అధిక ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థుల తల్లి దండ్రులను ఇబ్బందులు గురిచేస్తూ, తల్లిదండ్రుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ గురుకులంలో సీటు వచ్చి నందువల్ల టిసి కావాలని అడిగితే ఇబ్బందుల గురిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గంధగల్ల ప్రసాద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ వివరణ కోరెందుకు ఫోన్లో సంప్రదించగా స్పందించలేదు.

## సురేష్‌ను పరామర్శించిన కార్పొరేటర్ పుష్ప

**రామచంద్రాపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రాపురంలో నివాసం ఉంటున్న సురేష్‌ను బుధ వారం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ పరామర్శించారు. ఇటీవల కురిసన భారీ వర్షానికి సురేష్ ఉంటున్న ఇల్లు కూలిపోయిందన తెలుసుకున్న కార్పొరేటర్ పుష్ప సురేష్ నివాసానికి చేరుకుని పరిస్థితిని అడిగి తెలుసుకుని తన వంతుగా ఆర్థిక సహాయం అందించి అండగా మేముంటాం అని భరోసా కల్పించారు. కార్యక్రమంలో రాజేస్, సిఎం మల్లేష్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## మొక్కలను నాటి సంరక్షించాలి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 6,ప్రభాతవార్త:** మొక్కలను నాటి సంరక్షించా లని చందాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం నాడు మండల పరిధి చందాపూర్ లోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలసి మొక్కలను నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఇంటి పరిసరాల్లో మొక్కలను నాటాలని, మొక్కలను నాటడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఉపాధ్యాయురాలు తోటవ్వ, ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరిలు ఉన్నారు.

## మండలంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్

**చిలిపిచెడ్, ఆగస్టు 6 (ప్రభాతవార్త) :** గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.దీంతో చిలిపిచెడ్ మండలంలోని చండూరు గ్రామం లో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించరు. ఈ డ్రైవ్‌ను మండల స్పెషల్ ఆఫీసర్ నిత్యానంద, ఎంపీడీవో ప్రశాంత్ పరిశీలించారు. అంగన్‌వాడీ ప్రభుత్వం పాఠశాలలో ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రదేశాలలో సానిటేషన్ స్ప్రే చేయాలని వారన్నారు. అనంతరం సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతి పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



శానిటేషన్ చేస్తున్న దృశ్యం

## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కేశంపేట జులై 6 ప్రభాతవార్త**

కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామానికి చెందిన బ్యాగరి శాంతమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. బ్యాగరి శాంతమ్మది నిరుపేద కుటుంబం కావడంతో విషయాన్ని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బాలాజీ కాంగ్రెస్ పార్టీ కేశంపేట మాజీ జెడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు. శాంతమ్మ కుటుంబానికి రూ.5,000 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించి, ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వారికి మనోధైర్యాన్ని కల్పిస్తూ, కుటుంబానికి అండగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. ఇది మానవతా విలువలకు నిదర్శనమని గొప్ప మనసుతో ఆర్థిక సహాయాన్ని అందించిన మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలాజీ, లక్ష్మయ్య, ఏ ప్రకాష్ గౌడ్, సంపంగి ఆంజనేయులు, పాల్గొన్నారు.

## పరిగిలో జయశంకర్ విగ్రహం ఏర్పాటు

### :మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి ఆగస్టు 6 ప్రభాతవార్త :**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా పరిగి పట్టణంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మహేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని, తొలి,మలి దశ ఉద్యమాల్లో జయ శంకర్ కీలక పాత్ర పోషించారని ఆయన చేసిన సేవలను కొనియాడారు.. జయశంకర్ జీవిత చరిత్రను ప్రజలకు తెలియజేయాలని, ఆయన ఆశయాలను స్ఫూర్తి పొందాలని యువకులకు పిలుపునిచ్చారు. పరిగి పట్టణంలో జయ శంకర్ విగ్రహాన్ని తన సొంత నిధులతో నెల రోజుల్లో ఏర్పాటు చేసి , విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**కేశంపేట జులై 6 ప్రభాతవార్త**

కేశంపేట మండల కేంద్రంలో బుధవారం అనారోగ్యంతో గూడ అంజనేయులు చనిపోయాడు గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి ప్రతిరి కుటుంబ సభ్యులకు రూ. 5000 వేల రూపాయలు , కేశంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ రమణ గౌడ్ రూ. 5000 వేల రూపాయలు అందజేసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్రాతి పాండు గౌడ్, పోలే పోగు మురళీమోహన్, రొయ్యల అంజయ్య, ఎద్మ హరికిషన్ రెడ్డి, గూడ మల్లేష్, తిమ్మగళ్ళ ఆంజనేయులు, యాదయ్య, కృష్ణయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రజా సంక్షేమానికే పెద్దపీట



సింగారం ఇంటింటా కార్యక్రమంలో నాయకులు ప్రజలు

**యాచారం ఆగస్టు 6 ప్రభాతవార్త :** బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పిలుపు మేరకు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా, యాచారం మండలం సింగారం గ్రామంలో ఇంటింటికి బీజేపీ – ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు" అనే నినాదంతో బీజేపీ గ్రామ సంపర్క్ కార్యక్రమం నిర్వహించారు.34, 35వ బూత్ అధ్యక్షులు నారోజు మాధవ చారి, వన్నవాడ శివ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగగా, బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మండల ఎన్నికల ప్రభారీ బోసుపల్లి ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ –బీజేపీ ప్రభుత్వానికి మళ్లీ మద్దతు ఎందుకు వస్తోందో ప్రజలకు చెప్పాలన్నారు. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజల స్పందన విశేషంగా ఉండటం గమనార్హం.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు జర్పుల విజయ్ నాయక్, బీజేవైఎం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి , మండల ఎన్నికల కన్వీనర్ యాదగిరి రెడ్డి ,మండల మాజి అధ్యక్షులు తాండ్ర రవీందర్ గారు ,బీజేపీ జిల్లా నాయకులు మధుకర్ రెడ్డి, నాగాని యాదయ్య ,మాజీ సర్పంచ్ రాయికంటి విజయ్ ,ఈశ్వర్, శాంతి కుమార్ ,బీజేపీ మండల నాయకులు నాగరాజు , సందీప్, సాయి గ్రామ సీనియర్ నాయకులు జంగయ్య యాదవ్ , జగదీష్ ,సాయి రెడ్డి, శ్రీను,ప్రకాష్, నందు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కిషన్ పల్లి పోచమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



కిషన్ పల్లి పోచమ్మ తల్లి భూమిపూజ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు

**యాచారం,జులై 6, ప్రభాతవార్త...**

యాచారం మండల పరిధిలోని మాల అనుబంధ గ్రామమైన కిషన్ పల్లి గ్రామంలో పోచమ్మ దేవాలయం మండపం నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు.గర్భగుడి ఆలయానికి రంగులు వేయించడానికి అయ్యే ఖర్చును మొత్తం సుమారు రూ 2,00,000 యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ కిషన్ పల్లి ఆలయ కమిటీ సభ్యులకు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. హామీ మేరకు ఆలయ మండపం నిర్మాణ పనులు ప్రారంభోత్సవం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. మాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి దేవాలయాలను అభివృద్ధి చేసుకుందాం అది మన అందరి బాధ్యత అన్నారు. పోచమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు గ్రామపంచాయతీలోని మాల్, మార్కెట్, కిషన్ పల్లి గ్రామ ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటూ అమ్మవారికి సేవ చేసుకునే భాగ్యం కల్పించినందుకు కిషన్ పల్లి గ్రామస్తులకు నా యొక్క హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోల్ల పద్మజ జహంగీర్, మాజీ వార్డు సభ్యులు దేరంగుల కృష్ణ, ఎర్రం సోమయ్య, ఆలంపల్లి వెంకటయ్య, జపాల కృష్ణయ్య, కంబాలపల్లి సాయిలు, పెరుమాండ్ల వెంకటయ్య, జపాల రాములు, జాపల జంగయ్య, జపాల చంద్రయ్య, జపాల సోమయ్య, అలంపల్లి యాదయ్య, ఆలంపల్లి మహేష్ ,జపాల నరసింహ, జపాల యాదయ్య, దొంకు జగన్ దొంకు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న యన్నం శ్రీధర్ రెడ్డి,తదితరులు



జయశంకర్ కు నివాళులర్పిస్తున్న నాయకులు



నందిగామలో ప్రొఫెసర్ జయశంకర్ సర్ జయంతిని జరుపుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు.



మండల కార్యాలయం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు



ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఆచార్య జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మాడ్గులలో జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న సిబ్బంది



ప్రొపెసర్ జయశంకర్‌సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రొపెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్‌రెడ్డి తదితరులు



జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు, అధికారులు

## జయశంకర్ ఆశయాలు కొనసాగిద్దాం

**కేశంపేట మండలంలో..**

**కేశంపేట ఆగస్టు 6 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర వహించిన తెలంగాణ జాతి స్థాపిత మహనుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యన్నం శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం జయశంకర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నీవాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి, దైద పర్వతాలు, ఎన్నంశ్రీకాంత్ రెడ్డి, కోడిపర్తి శ్రీకాంత్ రెడ్డి,యారం భాస్కర్ రెడ్డి,భాస్కర్ నాయక్, సంతాపూర్ రాజు, చందు నాయక్,ఎడమ సురేందర్ రెడ్డి, మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట్ మండలంలో...**

**బొంరాస్‌పేట్, ఆగష్టు 6, ప్రభాతవార్త ః** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు కొనసాగించేందుకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ విద్యావంతుల వేదిక నేతలు అన్నారు. ఆచార్య జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకొని టీవివి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఆయన జయంతి వేడుకలు నిర్వహించారు. మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో ఉన్న ఆచార్య విగ్రహానికి పూలమాలలు వేసి టీవివి నేతలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో రవీందర్ గౌడ్, బాకారం చంద్రశేఖర్, బాకారం మల్లయ్య,గోపాల్, అనిల్ కుమార్, వేణుగోపాల్ యాదవ్ ఉన్నారు.

**నందిగామలో**

**నందిగామ ఆగస్టు 6 ప్రభాతవార్త:** నందిగామ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎర్రగారి స్వామి, నాయకులు ఎర్ర శ్రీనివాస్ గౌడ్, దార సురేష్, ఈశ్వర్ యాదవ్, పెంటయ్య గౌడ్, నవీన్ యాదవ్, శ్రీకాంత్, రాములు,ఏకుల రవి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

**నవాబుపేట మండలంలో..**

**నవాబుపేట ఆగస్టు 6,ప్రభాతవార్త :** విద్యార్థి దశనుండే తెలంగాణ నినాదాన్ని వినిపించిన ఉద్యమ కెరటం సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సారని పలువురు కొనియాడారు. బుధవారం మండలంలోని ఆయాగ్రామాల్లో మండల కేంద్రంలో అధికారికంగా ప్రొఫెసర్ .యశంకర్ సార్ 91 వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అనురాధ, సీనియర్ అసిస్టెంట్ అజయ్‌కుమార్ సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు శాంతకుమార్, శేఖర్, పాల్గొన్నారు.

**షాద్‌నగర్‌లో**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు06) :** షాద్‌నగర్‌లో కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న జయశంకర్ విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్, జనార్ధన్, కరుణాకర్, నక్క బాలరాజ్, నరసింహులు, సత్యం, రవీందర్ నాయక్, నర్సింహులు, రాములు, అర్జున్ కుమార్, మధురాపురం వెంకట్ రెడ్డి, శ్యామ్, అశోక్, నర్సింలు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**టీసీ సేన ఆధ్వర్యంలో..**

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల సందర్భంగా బీసీ సేన ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీసేన నాయకులు కత్తి చంద్రశేఖర్, గిరి, తంగేడిపల్లి శంకర్, భాగ్యలక్ష్మీ, జక్కల జలజ, జయ శ్రీకాంత్, భూషం నరేష్, మల్కాపురం రవి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

**జయశంకర్‌కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే**

తెలంగాణ ఉద్యమ మార్గదర్శకుడు, నేటితరం ప్రజానీకానికి ఆదర్శప్రాయుడు ఆచార్య జయశంకర్ అని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని న్యూసిటీ కాలనీలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, మన్నె నారాయణ, నటరాజ్, లక్ష్మణ్ నాయక్, రాఘవేందర్ రెడ్డి, లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, నక్కల వెంకటేష్ గౌడ్, పాల్గొన్నారు.

**మాడ్గుల మండలంలో..**

**మాడ్గుల,ఆగస్టు6,ప్రభాతవార్త:–** తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని ఆర్ఐలు శేకర్,శ్రీనయ్యలు అన్నారు.బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి సందర్భంగా మాడ్గుల తహసీల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది భార్గవరామ్,అంజీ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లెడ్ చౌదరి గూడ మండలంలో..**

**జిల్లేడు చౌదరిగూడెం, అగస్టు, 6, (ప్రభాతవార్త):** జిల్లెడ్ చౌదరి గూడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ హఫీజ్ ఆధ్వర్యంలో ప్రొపెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను బుదవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జయశంకర్‌సార్ చిత్ర పటానికి పూల మాళలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ అబ్దుల్ జబ్బర్ .మాజీ వైస్ చేర్మెన్ పడకండి వెంకటేష్ ,మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మీదిగడ్డ బాబురావు , కోనేరి నర్సింగ్ రావు , బంగారు రాంచెంద్రయ్య ,మాజీ ఎంపీటీసీలు రాములు, మానయ్య,మాజీ సర్పంచ్ గోపాల్,సీనియర్ నాయకులు అక్రమ్, గ్రామకమిటీ అధ్యక్షులు ఇస్మాయిల్, మోతిలాల్ నాయక్,జహంగీర్,శివరాజ్, మోహనచారి, మల్లేష్, అన్వర్,శ్రీను, చిన్న,సత్యం ముదిరాజ్ పాల్గొన్నారు.

**కొత్తూరు మున్సిపల్ కార్యాలయంలో**

**కొత్తూరు, ప్రభాతవార్త, (ఆగస్టు6) :** ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుల లావణ్య దేవేందర్ యాదవ్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.బాలాజీ, వైస్ చైర్మన్ దోలి రవీందర్, కౌన్సిలర్లు పీర్లగూడెం మాధవి గోపాల్ గౌడ్, జె.అనిత, శ్రీనివాస్ గౌడ్, బ్యాగరి ప్రసన్నలత యాదయ్య, పాత్లావత్ సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ మున్సిపాలిటీలో...**

**మేడ్చల్, ఆగస్టు 6. ప్రభాతవార్త ః** ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మేడ్చల్ మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ చంద్రప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన చేసిన సేవలు చిరస్మరనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**దుద్యాల్ మండలంలో..**

**దుద్యాల్, ఆగస్టు 06, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎంఈవో విజయరామారావు, విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని, ఆయన ఆశయాల ు కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లప్ప, సుధాకర్ రావు, అభయ్ కుమార్, రవి నాయక్, ముకుందా రెడ్డి, శ్రీనివాస్, రమేష్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

## అనురాధకు ఉపాధ్యాయుల అభినందనలు

**బొంరాస్‌పేట్, ఆగష్టు 06, ప్రభాతవార్త ః**



అ నురాధను అభినందిస్తున్న ఉపాధ్యాయుడు బాకారం మల్లయ్య.

మండల కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న కోటపు అనురాధను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాల పునః ప్రారంభం నుండి నేటి వరకు జూన్ జూలై మాసాలలో 37 రోజులకుగాను క్రమం తప్పక పాఠశాలకు హాజరై 100 శాతం హాజరుతో తోటి విద్యార్థులకు ఆ విద్యార్థి ఆదర్శంగా నిలిచారు. అందుకు గా ను బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.తరగతి ఉపాధ్యాయుడు బాకారం మల్లయ్య ఆ విద్యార్థినికి ప్రోత్సాహక బహుమతి గా పరీక్ష ప్యాడ్ అందజేసి ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటపు అ నురాధ స్ఫూర్తి తో ప్రతి విద్యార్థి క్రమం తప్పక పాఠశాలకు హాజరు కావాలని తెలిపారు. అందువల్ల విద్యార్థులకు సమయ పాలన,విషయ పరిజ్ఞానం, అవగాహన, ఆసక్తి , ఆత్మ విశ్వాసం పెంపొందుతాయని ఆయన తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల ముందస్తు అరెస్టు



మధ్యాహ్న భోజన కార్మికులను అరెస్టు చేసన పోలీసులు

**బొంరాస్‌పేట్, ఆగష్టు 06, ప్రభాతవార్త ః** మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ు పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా గత ఐదు నెలలుగా మధ్యాహ్న బోజన కార్మికుల జీతాలు పెండింగ్ బిల్లులు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఆ సంఘం నేతలు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయ ముట్టడికై చలో హైదరాబాద్ కు పిలుపు నిచ్చారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అప్రమత్తమైన స్థానిక పోలీసులు ఏఎస్సై రాములు ఆధ్వర్యంలో మధ్యాహ్న బోజన కార్మికుల ను అగ్గ నారు అంజిలయ్య, అగ్గ నారు లక్ష్మి,, ఆళ్లగడ్డ వెంకటమ్మల ు హైదరాబాద్ వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేశారు. ఇందులో కానిస్టేబుల్ బాలుగౌడ్ ఉన్నారు.

## హత్యాయత్నం కేసులో ముగ్గురికి రిమాండ్

**ధారూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త:** హత్యాయత్నం కేసులో ముగ్గురు నిందితులు రిమాండ్ చేసినట్లు ఎస్సై సున్నం రాఘవేందర్ మంగళవారం తెలిపారు. ఇందు కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని రాంపూర్ తం డాలో ఈనెల 1న (శుక్రవారం) సభావాత్ మోహన్ తన కోడిని చంపిన విషయం లో అదే గ్రామానికి చెందిన సభావాత్ శంకర్ తో గొడవ జరిగింది. వారి మధ్య మాటకు మాట పెరిగి ఒకరొనొకరు కొట్టుకున్నారు. అదే సమయంలో శంకర్ మోహన్‌ను గొడ్డలితో కొట్టాడు. దీంతో సభావత లక్ష్మీబాయి రాడుతో శంకర్‌ను గాయపరిచింది. తన తండ్రికి కొట్టడంతో శంకర్ కొడుకు రాజేష్ రోకలి కట్టెతో మోహన్ తలపై కొట్టగా తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. దీంతో మోహన్ భార్య పార్వతీ భాయ్ ఫిర్యాదు మేరకు ధారూర్ ఎస్సై సున్నం రాఘవేందర్ కేసు నమోదు చేసి విచారించి, సభవత్ రాజేష్, శంకర్, లక్ష్మీబాయిలు రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## వసతిగృహాలు, గురుకులాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

### -జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



వార్డెన్‌ల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 6, ప్రభాతవార్త ః** జిల్లాలో ఉండే అన్ని వసతి గృహాలు, రెసిడెన్సియల్ గురుకులాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి మంచి వాతావరణములో విద్యార్థులు చదువుకునే ఆవకాశం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశము హాలు నందు ఎస్సి, బిసి, గిరిజన, మైనారిటీ సంక్షేమ అధికారులు, వసతి గృహాల వార్డెన్ల తో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశములో అయన మాట్లాడుతూ, జిల్లాలో ఉండే అన్ని వసతి గృహాలకు ఇప్పటికే మొదటి విడతగా మంజూరు చేసిన నిధులతో వసతి గృహాలలో రిపేరు ప నులు పూర్తి చేశామన్నారు. ప్రతి వసతి గృహంలో చేసిన రిపేరుకు ముందు ఫోటోలు, పనులు చేసిన తర్వాత ఫోటోలు పంపించాలని సూచించారు. పనులకు సంబంధించిన ప్రతి హాస్టల్‌లో రూఫ్ లీకేజీ, మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్, కిటికీలు, తలుపులు, వసతి గృహాల్లో మెనూ ప్రకారం భోజనం, త్రాగునీటికి ఆర్ఓ ప్లాంట్స్ అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాట్ల పై మండలాల వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంక నూ ఏ హాస్టల్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఎన్ని రూములు ఉన్నాయి, ఏఏ పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నవి, చేసిన ప నులే కాకుండా ఇంకా మిగిలిపోయిన ప నులకు అధికారులు స్క్రూటినీ చేసి ప్రణాలికలు సిద్ధం చేయాలన్నారు. సమస్య ఎక్కడ ఉందో అధికారులు హాస్టల్స్ ను విజిట్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశం చారు. పిల్లలు వారి తల్లి తండ్రుల ు వదలి చదువు కోసము హాస్టల్ కు వస్తారని, ఎలాంటి సమస్య రాకుండ భోజనం విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలని,మె నూ ప్రకారం భోజనం తయారు చేసేటప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పోషకహారము అందించాలని ఆదేశించారు.కెజిబివి లు, హాస్టల్ లో పిల్లల చదువు పై హాస్టల్ వార్డెన్ లు బాధ్యత వహించాలని, విద్యార్థుల చదువులో ఉత్తీర్ణత, హాజరు శాతం పై అరా తీశారు. బాలికల వసతి గృహాల్లో తల్లి తండ్రుల ు తప్ప ఎవ్వరిని కూడా అ నుమతించ రాదని, అధికారులకు ఆదేశించారు.వైద్య బృందాలు ప్రతి హాస్టల్‌ను విజిట్ చేసి విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయాలనీ వైద్య అధికారి ని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సమస్తలు ) సుదీర్, ట్రిని కలెక్టర్ హర్షచౌదరి ,డిఆర్‌డిఏ శ్రినివాస్, సంక్షేమ అధికారులు కమలాకర్ రెడ్డి, ఉపేందర్, జిల్లా వైద్యాదికారి లలితా దేవి, సివిల్ సప్లయ్ సుదర్శన్, మైనార్టీ అధికారి రాజేశ్వరి ,ఎస్సి, బి, సి, గిరిజన వసతి గృహాల వార్డె న్లు తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగులతో జాగ్రత్తలు పాటించండి

### డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు6) :** నులి పురుగులతో జాగ్రత్తలు పాటించాలని షాద్‌నగర్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మీ తెలిపారు. ఈనెల 11న నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం గురించి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు ప్రధానోపాధ్యాయులకు, అంగన్‌వాడీ సూపర్ వైజర్లకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు మాట్లాడుతూ నులి పురుగులు అనేవి మానవులలో ప్రేగుల నుండి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులని, ఇవి మూడు రకాలు అని, ఎలిక పాములు, నులి పురుగులు, కొంకి పురుగులు అని తెలపారు. నులి పురుగులు పిల్లలు ఆరుబయట వట్టి కాళ్లతో ఆడుకోవడం వల్ల, చేతులు కడుక్కోకుండా ఆహారం తీసుకోవడం, బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయడం వల్ల, అపరిశుభ్ర పరిసరాలలో నివసించడం వల్ల సంక్రమిస్తాయని తెలిపారు. నులి పురుగులు పిల్లల కడుపులో ఉండడం వల్ల రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, ఆందోళన, కడుపునొప్పి, వికారము, విరేచనాలు, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. ఇలాంటి లక్షణాలు ఉంటే ఆల్బెండజోల్ మాత్రలు వేస్తే పిల్లల్లో రక్తహీనతను నియంత్రిస్తుందని, పోషకాల గ్రాహలను మెరుగు పరుస్తుందని, వీటి వల్ల పిల్లల్లో ఏకాగ్రత, విద్యను నేర్చుకోగల సామర్థ్యాన్ని పెంచుతుందని అన్నారు. అనంతరం డాక్టర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ ఈనెల 11న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లోని 1 నుండి 19 సంవత్సరాల వయసు గల విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లను ఇవ్వాలని సూచించారు. అందరు కలిసికట్టుగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చించోడ్ వైద్యాధికారిణి డాక్టర్ స్రవంతి, బూర్గుల వైద్యాధికారి డాక్టర్ రాఘవేందర్, ఎంపీహెచ్ ఈవో శ్రావణ్ కుమార్, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీరామ, అమృత, హెల్త్ అసిస్టెంట్ రెడ్యా నాయక్, లింగం, రవి కుమార్, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణా శిబిరంలో మాట్లాడుతున్న డాక్టర్ విజయలక్ష్మీ

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE
RANGA REDDY DISTRICT
AT: MALKAJGIRI
O.S.No. 150 OF 2022
BETWEEN:
SMT Mullampally Aparna ... Plaintiff
AND
Kommidi Narsimha reddy & others ..Defendants
To
1. Nakka Krishna S/o Venkataiah aged about 50 years, Occ: Business R/o. Dayara Village, Keesara Mandal Ranga Reddy District.
2. Kandula Choudary S/o. Brahmaiah, aged about 65 years, Occ: Business R/o. H. No. 3-10, Nacharam, Ranga Reddy District.
NOTICE
The plaintiff herein had filed the above suit for Declaration to declare the plaintiff herein as the owner and recovery of possession of the suit schedule property bearing No. 59 & 60 in Sy. No. 254 an extent of 400 Sq. Yds, or 334.4 Sq.mtrs. Vide Doc No. 8415 of 1992 dated 07, Octoberr 1992. Situated at Dayara village, Keesara Mandal, Medchal District, against yourselves and other defendants. The Hon'ble Court was pleased to order for substitute service for your appearance and posted the matter to 07-08-2025.
Hence, you are requested to appear before the above said Hon'ble Court at 10:30 a.m. on the said date either personally or through your authorised counsel, for submitting your claim or otherwise the matter will be adjudicated as per law.
Hence, this notice.
(BY ORDER OF THE COURT)
GALI VASUDEVA RAO
ADVOCATE
Office at: H.No.3-7-200/50, Press Colony, Mansoorabad, Saroor Nagar– 500 068
9550562341

## బడుగు జీవుల గుండెల నిండా.. గద్దరన్న ఉద్యమ జెండా

### కాంగ్రెస్ ఆదివాసీ గిరిజన కోఆర్డినేటర్ రఘు నాయక్



గద్దర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు06) :** ప్రజాకవి గద్దర్ 2వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు గల ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆదివాసీ గిరిజన కోఆర్డినేటర్ పి.రఘు నాయక్ మాట్లాడుతూ అనివార్య కారణాల వలన ఈనెల 3న ప్రారంభించాల్సిన గద్దర్ విగ్రహావిష్కరణ వాయిదా పడిందని, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ కార్యక్రమానికి రావాల్సి ఉందని, బీసీ గర్జన లాంటి కార్యక్రమాలు ఉన్నందున ఆయన రాలేకపోయారని తెలిపారు. త్వరలోనే ఆయన విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని అన్నారు. ప్రజానౌకగా పేరుపొందిన గద్దర్ బడుగు, బలహీన వర్గాలకు కూడు, గూడు, గుడ్డ ఉండాలని కోరుతూ తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, మసూద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## 40 రోజులు క్షేత్రస్థాయిలో సర్వేలు చేయాలి

### మండల తహసీల్దార్ రమేష్ కుమార్



ట్రైనీ సర్వేయర్లకు నియామక పత్రాలు అందజేస్తున్న తహసీల్దార్ రమేష్‌కుమార్

**కొందుర్గు, ప్రభాతవార్త, (ఆగస్టు06) :** శిక్షణ నిమిత్తం మండలానికి వచ్చిన సర్వేయర్లు 40 రోజుల పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో మండల సర్వేయర్ డి.పి. ఆంజనేయులు పర్యవేక్షణలో సర్వే పనులు చేస్తారని మండల తహసీల్దార్ కె.రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక తహశీల్ కార్యాలయంలో మండలానికి నియమించిన 9 మంది శిక్షణ సర్వేయర్లకు ఆయన నియామక పత్రాలను అందజేశారు. ఎలాంటి పక్షపాతం లేకుండా సర్వే చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ డి.పి.ఆంజనేయులు, ట్రైనీ సర్వేయర్లు పాల్గొన్నారు.

## సమాచార దరఖాస్తులకు సకాలంలో స్పందించండి

### రాష్ట్ర కమిషనర్ దేశాల భూపాల్



సమాచార హక్కు బోర్డును పరిశీలిస్తున్న దేశాల భూపాల్

**కొందుర్గు, ప్రభాతవార్త, (ఆగస్టు06) :** సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి సకాలంలో స్పందించి సరైన సమాచారం అందించి పరిష్కరించేందుకు కృషి చేయాలని రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ కొందుర్గు మండల తహసీల్దార్ కె.రమేష్ కుమార్‌ను కోరారు. బుధవారం ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని నోటీసు బోర్డును పరిశీలించారు. అనంతరం తహసీల్దార్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం వివరాలను నోటీసు బోర్డులో పొందుపరచాలని, అలాగే ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని పరిష్కరించారనే వివరాలను రిజిస్టార్‌లో నమోదు చేయాలని సూచించారు. సిబ్బంది కొరత వల్ల సమాచారం వివరాలు సమాచారం వివరాలు నమోదు చేయలేదని, ఇకనుండి అన్ని వివరాలు నమోదు చేసి దరఖాస్తులను పరిశీలించి సరైన సమాచారం ఇస్తామని తహసీల్దార్ రమేష్ కుమార్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన 1800 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, అధికారుల సహకారంతో త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్ర కమిటీ బృందం కృషి చేస్తుందని ఆయన విలేకరులతో అన్నారు.

## వైద్య ఖర్చులకు ఎల్‌వోసీ అందజేత

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు6) :** కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదల ఆరోగ్యమే ప్రధానమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామానికి చెందిన ఎం.డి.పకీర్ పాషా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అతడి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2.50 లక్షల ఎల్‌వోసీని మంజూరు చేయించారు. బుధవారం శ్రీకాంత్ రెడ్డి నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితుడికి ఎల్‌వోసీని అందజేశారు. ఈ సంద్భంగా పకీర్ పాష కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డిగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు రంగంపల్లి సురేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్‌కు ఆర్థికసాయం



డిజిటల్ క్లాస్ రూమ్‌ను పరీక్షిస్తున్న నాయకులు

**తలకొండపల్లి ఆగస్టు 6, ప్రభాతవార్త:**
తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్ ఏర్పాటు కోసం వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. చీపునుందల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎర్ర సుధాకర్ రెడ్డి తను వ్యక్తిగతంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సౌలభ్యం కోసం 30 వేల రూపాయలతో డిజిటల్ క్లాసును, ఒక సంవత్సరం పాటు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించారు. విద్యార్థుల చదువుకు నేటి కంప్యూటర్ యుగానికి పోటీపడే విధంగా ప్రవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను కూడా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని పలువురు కొనియాడా రూ. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య నాయకులు, రేణు రెడ్డి ,మాజీ సర్పంచ్ రఘుపతి, ఉపాధ్యాయులు రాములయ్య, నరేందర్ గౌడ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ కోర్టు కాంప్లెక్స్‌లో సిసి రోడ్డు పనులకు భూమిపూజ



కోర్టు కాంప్లెక్స్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు06) :** షాద్‌నగర్ కోర్టు కాంప్లెక్స్‌లో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులతో కోర్టు కాంప్లెక్స్ మరింత శోభాయమానంగా మారనుంది. షాద్‌నగర్ న్యాయవాద బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు కాంప్లెక్స్‌లో సీసీ రోడ్డు నిర్మాణం కొరకై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను సంప్రదించగా న్యాయవాదుల కోరికపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటనే స్పందించి తక్కువ కాలంలో మున్సిపల్ నిధులు కేటాయింప చేయించి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేందుకు ప్రోత్సాహం అందించారు. మున్సిపల్ నిధులు కేటాయించడంతో కోర్టు కాంప్లెక్స్‌లో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనుల పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి మరియు జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవిలు హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయలు సమర్పించి సీసీ రోడ్డు పనులను ప్రారంభింపజేశారు. న్యాయవాదులు అడిగిన వెంటనే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా వెంటనే అధికారులతో సంప్రదింపులు జరిపి నిధులు మంజూరు చేయించి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడానికి పూర్తి సహకారం అందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాల రావు, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు మరియు జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు సంతోషం వ్యక్తపరుస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా కోర్టు కాంప్లెక్స్‌లో బహుళ అంతస్తు నిర్మాణం కొరకై 8 కోట్ల రూపాయల అనుమతులకు కూడా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన ప్రోత్సాహాన్ని అందిస్తున్నందుకు కూడా న్యాయవాదులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ నూతన కార్యక్రమాలతో కోర్టు కాంప్లెక్స్ నూతన శోభను సంతరించుకొని ఉంది. కక్షిదారులకు అనుగుణంగా కోర్టు కాంప్లెక్స్ మారనుండడంతో అటు కోర్టు సిబ్బంది, ఇటు కక్షిదారులు, మరోవైపు న్యాయవాదులు సమిష్టిగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి రాజకీయ పార్టీకి బూత్ అసిస్టెంట్లు నియమించుకోవాలి : అదనపు కలెక్టర్ సుధీర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6, ప్రభాతవార్త :**
జిల్లాలో పోలింగ్ కేంద్రాలకు ప్రతి పార్టీ నుండి బూతు స్థాయి అసిస్టెంట్లు నియామకానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారము అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో పోలింగ్ స్టేషన్‌ల హేతు బద్ధీకరణకు సన్నాహాలు, కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటుతో పాటు భవనాల గుర్తింపు తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నుద్దేశించి అదనపు కలెక్టర్ సుదీర్ మాట్లాడుతూ, బూతు స్థాయి అసిస్టెంట్లు ప్రాధాన్యత ఎంతో అవసరమని, వారి నియామకానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పోలింగ్ కేంద్రంలో 1200 మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకూడదనే నిబంధనల మేరకు ఎన్నికల కమిషన్ అ నుమతి మేరకు పోలింగ్ కేంద్రాల ు ఏర్పాటు చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు. జిల్లాలో 284 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, బూత్ స్థాయి అసిస్టెం ట్లను ఏర్పాటు చేసి ఎన్నికల కమిషన్‌కు అప్లోడ్ చేసి వారి పర్మిషన్ తెసుకోవలసి ఉంటుందని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో బిఎల్ఓ లు, బిఎల్ఎ లు సమన్వయంతో పని చేస్తూ ఓటరు జాబితాలో పేర్లు మార్పులు చేర్పులు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మీనారాయణ, డిటి అనిత, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ల పేరుతో కేంద్రంపై కాంగ్రెస్ బురదజల్లే యత్నం

### -ముస్లింల ఓట్ల కోసమే కాంగ్రెస్ బిసిల జపం : బిజెపి



మేడ్చల్ జిల్లా విలేకరులతో మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా బిజెపి అర్బన్ అధ్యక్షులు ఎస్.మల్లారెడ్డి, జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్,పాల్గొన్న బిజెపి నాయకుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6, ప్రభాతవార్త**
బిసి రిజర్వేషన్ల పేరుతో కేంద్రంపై కాంగ్రెస్ బురదజల్లే యత్నం చేస్తుందని, కేవలం ముస్లీంల ఓట్ల కోసమే బిసిల రిజర్వేషన్ల నెపం కాంగ్రెస్ చేస్తుందని, 42శాతం బిసి రిజర్వేషన్లకు బిజెపి అసెంబ్లీలో సానుకూలత చెప్పిందని, చిత్తశుద్ధి ఉంటే తెలంగాణలో మంత్రివర్గంలో, నామినేటెడ్ పదవుల్లో బిసిలకు న్యాయం చేసి చూపించాలని మేడ్చల్ జిల్లా బిజెపి అర్బన్ అధ్యక్షులు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా విలేకరులతో వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తమ మెనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు, కానీ ఇపుడు బిసి బిల్లు పేరుతో అందులో 10శాతం ముస్లీంలకు రిజర్వేషన్లు కట్టబెట్టాలని చూస్తుందని విమర్శించారు. అయితే బిసిలకు ఇచ్చేది 42శాతంలో 32శాతం మాత్రమేనని వారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ బిసి రిజర్వేషన్ల పేరుతో బిసిలను మోసం చేస్తుందని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ను మాటతప్పిందని వారు విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ధర్నా ఆందోళన ముస్లీంలకు 100శాతం రిజర్వేషన్లు అమలు చేయటానికి స్పష్టం అవుతుందని, బిసిల కోసం కాదని వారి తీరును బట్టి స్పష్టం అవుతుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ చేస్తున్న ధర్నా బిసిల హక్కుల కోసం కాదని, ముస్లీంలకు రిజర్వేషన్లు కట్టబెట్టాలని చూస్తుందని వారు విమర్శించారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించటానికి బిజెపి మద్దతు ఇస్తుందని, దానిలోనే ముస్లీంల 10శాతం రిజర్వేషన్లు చూపటాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలో ప్రధాని బిసి ఉన్నట్లు, 27మంది కేంద్ర మంత్రులు బిసిలు ఉన్నారని అన్నారు. దామాషా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో మంత్రి వర్గంలో ఎంత మంది బిసిలు ఉన్నారని, నామినేటెడ్ పదవుల్లోనూ ఎంత మంది బిసిలు ఉన్న విషయంపై ఓ సారి ఆత్మపరిశీలన చేసుకోవాలని వారు గుర్తు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దళిత,గిరిజన,మైనార్టీ వర్గానికి అత్యున్నత పదవి రాష్ట్రపతి పదవిని సాధించి పెట్టిందన్నారు. తెలంగాణలో హిందువులను మైనార్టీలుగా మార్చాలన్న కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని వారు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే రోజు రాబోతుందని జిల్లా బిజెపి అర్బన్, రూరల్ అధ్యక్షులు ఎస్.మల్లారెడ్డి, బుద్ది శ్రీనివాస్‌లు స్పష్టం చేశారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు పూర్తిగ కల్పిస్తామంటే బిజెపి మద్దతు ఇస్తుందని, వీటిలో ముస్లీంలకు రిజర్వేషన్లు 10శాతం ఇస్తామంటే మంచి పద్దతి కాదని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వారితో పాటు జిల్లా బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వరచారి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పార్టీ కోకన్వీనర్ శివాజి రాజు, కొంపల్లి బిజెపి అధ్యక్షులు సతీష్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను పరిష్కరించాలి : అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న తహసీల్దార్ యాదగిరిరెడ్డి, తదితరుల దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 6, ప్రభాతవార్త**
భూభారతి, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన ధరఖాస్తులను పరిష్కారదిశలో భాగంగ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించి రికార్డుల తనిఖీలు నిర్వహించారు. ధరఖాస్తులు ఎంత వరకు పరిష్కారమైనట్లు తహసీల్దార్ యాదగిరిరెడ్డిని ఆయన అడిగి తెలుసుకున్నారు.జాప్యానికి గల కారణాలను ఆయనను అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక పరమైన ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే క్లియర్ చేసుకోవాలని, ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆన్‌లైన్ మాన్యువల్‌గా పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. దీనిలో శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి, సంబంధిత రెవెన్యూ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తరతరాలుగా వెనకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఢిల్లీలో జరిగిన ధర్నాలో పాల్గొన్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు06) :**
బీసీ రిజర్వేషన్లు 42 శాతం కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని కాంగ్రెస్ నాయకులు బుధవారం పార్లమెంటు ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ వేదికగా జరిగిన 42శాతం బీసీల రిజర్వేషన్‌పై వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించాలని, ఈ బిల్లుకు ఆమోదం తెలపాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, నటి విజయశాంతి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తదితరులు ఢిల్లీలో ధర్నాకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని, తరతరాలుగా వెనకబడిన వర్గాలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని, పెరియార్ కాలం నుండి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉందని గుర్తు చేశారు. దేశంలో పోరాటం చేసి బీసీ రిజర్వేషన్లు పెంచుకున్న ఏకైక రాష్ట్రం ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుకు తెలంగాణ సీఎం చేస్తున్న ప్రయత్నాలకు దేశవ్యాప్తంగా చాలా ప్రభుత్వాల నుండి పూర్తి మద్దతు లభిస్తుందని అన్నారు. రిజర్వేషన్ల అమలు కోసం కాంగ్రెస్ రాజీలేని పోరాటం చేస్తుందని, కేంద్రం మెడలు వంచైనా బీసీలకు రిజర్వేషన్ల అమలు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గం తరుపున ప్రభుత్వ ప్రతినిధిగా తాను కూడా మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## బిఆర్ఎస్‌కు ఇద్దరు రాజీనామా..వ్యక్తిగత కారణాలే

### -ఎదులాబాద్ బిఆర్ఎస్‌కు షాక్..ధర్మారెడ్డి, శ్రీనివాస్‌లు గుడ్‌బై



బీఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేసిన ధర్మారెడ్డి, శ్రీనివాస్

**ఘట్‌కేసర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌కు చెందిన ఇద్దరు నాయకులు బీఆర్ఎస్‌పార్టీకి గుడ్‌బై చెప్పారు. వ్యక్తిగత కారణాలతో పార్టీ నుంచి వైదొలుగుతున్నట్లు వారు ప్రకటించారు. ఈమేరకు బుధవారం తమ రాజీనామా పత్రాలను మండల, జిల్లా అధ్యక్షులకు పంపించారు. ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి-మండల బీఆర్ఎస్‌పార్టీ రైతు విభాగం అధ్యక్షులు చందుపట్ల ధర్మారెడ్డి బీఆర్ఎస్‌పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, మండల రైతు అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాంక్షతో 1998 నుంచి తెలంగాణ ఉద్యమంలో పనిచేశానని, 2010 నుంచి టీఆర్ఎస్‌పార్టీలో క్రియాశీలకంగా పనిచేయగా రైతు విభాగం అధ్యక్షులుగా రైతాంగ సమస్యలపై సేవలు అందించామని తెలిపారు. నా ఎదుగుదలకు సహకరించిన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఋణపడి ఉంటానని ఆయన లాంటి నిస్వార్థ రాజకీయ నాయకులను చూడలేదని పేర్కొన్నారు. ఏరాజకీయ పార్టీలో చేరబోనని, సామాజిక కార్యకర్తగా ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకుంటానని ధర్మారెడ్డి పేర్కొన్నారు. ఎదులాబాద్ మాజీ వార్డుస భ్యులు-జిల్లా బీఆర్ఎస్ యువజన విభాగం ప్రధానకార్యదర్శి ఎర్రోళ్ల శ్రీనివాస్ బీఆర్ఎస్‌పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామాను జిల్లా అధ్యక్షులకు పంపించినట్లు తెలిపారు. పార్టీలో మాజీ సుధీర్‌రెడ్డి ద్వారా చేరి ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతో పనిచేసి జిల్లా స్థాయి పదవిలో ఉన్నానని క్రీడారంగంలో వాలీబాల్ ద్వారా గుర్తింపు లభించిందని తెలిపారు.

## మేడ్చల్‌లో ఘనంగా ఫలహారబండి ఊరేగింపు



మేడ్చల్‌లో ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న బీజేపీ నాయకులు

**మేడ్చల్, ఆగస్టు 6. ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలో బీజేపీ యువ నాయకుడు గౌలికార్ మహేష్ ఆధ్వర్యంలో గడి మైసమ్మ ఫలహార బండి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి పట్టణంలోని పాతబస్తీ కటికే వాడ నుంచి ప్రారంభించి పలు వీదుల గుండా ఊరేగిపు జరిపి ఆమ్మవారి ఆలయానికి చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు విక్రంరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదర్శన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బొద్ది శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా హరినాథ్, ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌దాస్, ఎల్లంపేట్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీశైలం, మున్సిపల్ మాజీ అధ్యక్షుడు అంజనేయులు, మాజీ కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాస్, హంసరాణి, నాయకులు కిషన్‌రావు, సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్, లక్ష్మణ్, అర్జున్ బాబు, రాజు, హేమలతారెడ్డి, పుష్పరెడ్డి, వంశీరెడ్డి, వెంకటేష్, ఉపేందర్, ఈశ్వర్, బాబు రాజు, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**కీసర, ఆగస్టు6, ప్రభాతవార్త:** ఫీడర్ నిర్వహణ,పీఎంఐ పనుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ అధికారి మురళీక్రిష్ణ తెలిపారు.ఈ నెల 7వ తేదీన (నేడు) తిమ్మాయిపల్లి ఫీడర్ యాద్గార్‌పల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని తిమ్మాయిపల్లి,ఏజిఎల్,నర్సంపల్లి,ధర్మారం,ఏజిల్‌లలో ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు తెలిపారు.

## నిరుపేదలకు అండగా ఉంటా

**కీసర, ఆగస్టు6, ప్రభాతవార్త:**



బంటు నర్సింగ్‌రావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగేటి పర్వత్‌రెడ్డి

నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగేటి పర్వత్‌రెడ్డి అన్నారు.బుదవారం గోధుమకుంట గ్రామానికి చెందిన బంటు నర్సింగ్ రావు అకాల మరణం చెందడం చాలా బాధాకరమని చాలా చిన్న వయస్సులో ఇటీవల అనారోగ్యంతో మరణించడం అతని కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని చెప్పారు.వారికి కుటుంబానికి ఎలాంటి ఆపద ఉన్నా అండగా ఉంటానని చెప్పారు.బంటు నర్సింగ్‌రావు దశదిన కర్మకి 50 కిలోల బియ్యం,15 లీటర్ల మంచినూనె,8 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బంటు శ్రీనివాస్,బంటు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముర్రుపాల ప్రాముఖ్యత పట్ల అవగాహన కలిగి ఉండాలి



తల్లి పాల వారోత్స వాల్లో పాల్గొన్న అంగన్‌వాడీ సూపర్ వైజర్

**దుద్యాల్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ముర్రుపాల ప్రాముఖ్యత పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల, పల్లె దవఖాన డాక్టర్ హర్షవర్దన్ లు అన్నారు. బుధవారం గౌరారం అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సూపర్వైజర్ మంజుల, డాక్టర్ హర్షవర్ధన్ లు హాజరై మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి, ముర్రుపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు. బిడ్డ పుట్టగానే ముర్రుపాలు తాగించాలని, ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని అది బిడ్డకు భవిష్యత్తులో రోగాల బారిన పడకుండా కాపాడుతుందన్నారు. 6 నెలల వరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. ఇతర పానియాలు తాగించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లు సుకన్య, బాలమణి, ఏఎన్ఎం కవిత, ఆశా కార్యకర్త వెంకటమ్మ, గ్రామానికి చెందిన గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికకు సన్‌రైజ్ ట్రస్ట్ రూ.20 వేలు ఆర్థికసాయం

**ఘట్‌కేసర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న బాలికకు సన్‌రైజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం చేశారు. హైదరాబాద్ మల్కాజ్‌గిరికి చెందిన తాటికొండ రాజేంద్రప్రసాద్ కూతురు అన్విక (5) తెల్లరక్తకణాల క్షీణిత వ్యాధితో బాధపడుతున్నది. ఈవ్యాధి కారణంగా తరచూ రక్తస్రావం అవుతుండటంతో ప్రతివారం ఆసుపత్రికి వెళ్లి తెల్ల రక్త కణాలు ఎక్కించుకోవలసి వస్తుంది. దీంతో ఆసుపత్రి ఖర్చులు పెరిగిపోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రి ఖర్చులు అధికం కాగా ఆర్థిక సాయం కోసం సన్‌రైజ్ ట్రస్ట్ సభ్యురాలు వై.స్వరూప కోరగా పేద కుటుంబం కావడంతో ట్రస్ట్ ద్వారా రూ.20 వేల చెక్కును బాధితురాలి తండ్రి రాజేంద్రప్రసాద్‌కు అందజేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో ట్రస్ట్ కార్యాలయంలో సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వై.సుందర్‌రావు, ఎం.శ్రీకాంత్, బి.సోమయ్య, ఎ.వీరారెడ్డి, జి.బంగారుబాబు, ఎన్.రామయ్య, ఎ.మల్లిఖార్జున్‌రావు, వై.స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

**పూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన వికారాబాద్‌జిల్లా పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి సమీపంలో చోటుచేసుకుంది.చెన్‌గోముల్ ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి కథనం ప్రకారం వికారాబాద్ పట్టణం ఆలంపల్లికి చెందిన ఎండి హాజిపాషా (24)అనే డ్రైవర్ తనసొంత డిసిఎంలో బుధవారం తెల్లవారుజామున సుమారు 3గంటల ప్రాంతంలో వికారాబాద్‌నుండి హైద్రాబాద్ పండ్ల మర్కెట్‌కు బయలు దేరాడు.పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి గ్రామశివారులో ఉన్న మూలమలుపువద్దకు రాగానే డిసిఎం అదుపుతప్పి రోడ్డు పక్కల ఉన్న మర్రిచెట్టుకు ఢీకొంది.దీంతో తీవ్రగాయాలు అయిన హాజిపాషాను చికిత్స నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు ప్రథమ చికిత్సచేసి మెరుగైన చికిత్సకోసం నగరంలోని శిఖరా ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ ఉదయం సుమారు 9గంటల ప్రాంతంలో హాజీపాషా మృతిచెందినట్లు,మృతుడి తల్లి షాహీన్‌బేగం పిర్యాదు మేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## పెంజర్ల విద్యార్థుల అసాధారణ ప్రతిభ



రాష్ట్రస్థాయిలో పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

**కొత్తూరు, ప్రభాతవార్త, (ఆగస్టు06) :** కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు క్రీడల్లో తమ అసాధారణ ప్రతిభను కనబరుస్తూ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు అర్హత సాధించారు. తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్, సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో సబ్ జూనియర్ జావలిన్ త్రో విభాగంలో షేక్ జకీ (8వ తరగతి), జి. చిత్ర (7వ తరగతి), నందిని (8వ తరగతి) ఉత్తమ ప్రతిభను కనబరిచారు. దీంతో వారు త్వరలో జనగాం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల విజయానికి మద్దతుగా శ్రమించిన ఫిజికల్ డైరెక్టర్ కె.పి.ఆర్.మోనాలిసాను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నలక్ష్మీ, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు. విద్యార్థులు జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ చాటాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విజయగాథ యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం సరైన మార్గనిర్దేశం, శిక్షణ, ప్రోత్సాహం ఉంటే ప్రపంచ స్థాయిలో రాణించగలరని అన్నారు.